క్లుప్తంగా

రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



దీక్ష చేస్తున్న అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేట పట్టణంలో దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలు ప్రారంభించి సోమవారానికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించే వరకు తాము దీక్షలను విరమించమని అఖిల పక్ష నాయకులు చెప్పారు. దీక్షలో అఖిలపక్షం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సిద్ధంగా ఉండాలి



సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ

శివ్వంపేట(నర్సాపూర్): జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ టీం వస్తున్నందున అందుకు సంబంధించి రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 నుంచి 2022 మార్చి వరకు నిర్వహించిన పనుల ఆడిట్ జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ అనీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): పలు పేద కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా సోమవారం ఆర్థికసాయం చేశారు. శివ్వంపేటకు చెందిన గంగాల నాగమణి అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల కోసం రూ. 5 వేలు, సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర యాదగిరి అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఖాదీర్, త్రినేశ్‌గౌడ్, కుమార్‌గౌడ్ ఉన్నారు.

ఇరుముడులతో స్వాములు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందంపేట గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములు ఇరుముడి కట్టుకొని మనుమాన్ మాల దీక్ష విరమణకు కొండగట్టుకు బయలుదేరారు. సోమవారం మండలంలోని చందంపేట గ్రామంలో మనుమాన్ మాలధారణ చేసిన హనుమాన్ స్వాములు 41 మండల దీక్ష పూర్తి చేసున్న సందర్భంగా హనుమాన్ ఆలయంలో చందన పూజోత్సవం, హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు నాయిని ప్రవీణ్‌కుమార్, సత్యరాజ్, స్వాములు స్వామిగౌడ్, నవీణ్‌గౌడ్, శివకుమార్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఎన్నిక

మెదక్ మున్సిపాలిటీ: మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా కల్లూరి సంజీవ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ఐబీలో ఎస్సీ, ఎస్టీ ఉపకులాల సంఘాల ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ కార్యవర్గం ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా సంజీవ, వైస్ చైర్మన్‌లుగా ప్రభాకర్, బాలరాజు, ఇతర సభ్యులుగా సామెల్, హరిప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్, జై భీమ్ సంఘం కార్యదర్శి మురళి, టీమాస్ కన్వీనర్ దేవయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ దుకాణదారులకు నోటీసులు



చికెన్ దుకాణదారులకు నోటీసులు ఇస్తున్న కార్యదర్శి

సాక్షి ఎఫెక్ట్..

శివ్వంపేట(నర్సాపూర్): కోళ్ల వ్యర్థాలు ఇష్టారాజ్యంగా రోడ్ల పక్కన పారబోస్తున్న విషయం సాక్షి దినపత్రికలో సోమవారం 'దుర్వాసనతో ఇబ్బందులు' అనే కథనం ప్రచురితమైంది. అందుకు ఎంపీడీఓ నవీన్‌కుమార్ స్పందించి, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఉన్న చికెన్ దుకాణాల వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గ్రామానికి దూరంగా గుంత తీసి వ్యర్థాలు వేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎరువుల తయారీకి పలువురు కోళ్ల వ్యర్థాలు తరలించే వారికి ఇచ్చేలా చూడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నాలుగు నెలలుగా వృథాగా నీరు



ఓ వెంచర్ వద్ద భగీరథ పైపు లీకేజీతో ఏర్పడిన బురదగుంట

- భగీరథ పైపులైన్ లీకేజీతో ఏర్పడిన పెద్ద గుంత
- పట్టించుకోని అధికారులు

అల్లాదుర్గం(మెదక్): నాలుగు నెలలుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయి నీరంతా వృథాగా పోతోంది. దీంతో ఆ నీరు మొత్తం బురదగుంటగా మారింది. పైపులైన్ లీకేజీ అయి నెలలు గడుస్తున్నా.. సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇది అల్లాదుర్గం మండలంలోని చిల్వెర గ్రామ శివారులో వెంచర్ పక్కన చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పథకానికి సంబంధించి అధికారులు, కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ సిబ్బంది ఉన్న వారు ఎక్కడ విధులు నిర్వర్తిస్తున్నారో ప్రభుత్వానికే తెలియాలి. అల్లాదుర్గం మండలంలోని చిల్వెర గ్రామ శివారులో వెంచర్ ద్వారం వద్దనే గుంత ఏర్పడటంతో ఇబ్బందులకు గురవుతున్నమని వెంచర్ కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- మరో వైపు స్వచ్ఛమైన తాగు నీరు వృథాగా పోతుంటే పట్టించుకునే వారే లేరని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు.

కలుషితమవుతున్న తాగునీరు



పైపులైన్ లీకేజీతో తాగు నీరు కలుషితమవుతోంది. లీకేజీ నీటితో పెద్ద మురికి గుంతగా మారింది. లీకేజీలను అరికట్టడంలో మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

– బేగరి సాయిలు, చిల్వెర

ఇబ్బంది పడుతున్నాం



భగీరథ పైపు లీకేజీ విషయం సంబంధిత అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదు. వెంచర్ దారితో పైపు లీకేజీతో పెద్ద గుంత ఏర్పడింది. వెంచర్‌లోకి వాహనాలు వెళ్లడంలేదు. దీంతో మేం ఇబ్బంది పడుతున్నారు.

రాంగారి కిషోర్,
వెంచర్ నిర్వాహకుడు, అల్లాదుర్గం

- ఇప్పటికైన కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం



ఎల్లమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, మంజీర జలాలతో శుద్ధోదక స్నానం, గణపతి పూజ, హోమం, అమ్మవారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, సర్పంచ్ వీరారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాయిబాబాగౌడ్, కవిత, నరసింహ గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు నాగరత్నంగౌడ్, నవీన్ గౌడ్, శేఖర్‌గౌడ్, పోచగౌడ్, రామాగౌడ్ ఉన్నారు.

హనుమాన్ జయంతిని ప్రశాంతంగా జరుపుకోవాలి

మనోహరాబాద్(తూప్రాన్): హనుమాన్ జయంతిని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్‌ఐ సందీప్‌రెడ్డి అన్నారు. పీస్ కమిటీ సమావేశంలో ఇరు వర్గాలకు సూచించారు. సోమవారం మనోహరాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద పలు గ్రామాలకు చెందిన వారితో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జావీద్ పాషా, ఇర్ఫాన్, ఉమర్, సలీం, అజ్జు, తౌఫీక్, మల్లేశ్, ఈరక్క గోపాల్ పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్‌ఐ ప్రతాప్, లక్ష్మి, పోలీస్ సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రంజాన్, హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. శ్రీమాన్‌రెడ్డి, హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకట్‌రాములు ఉన్నారు.

7న జిల్లా రజక సంఘం సమావేశం

మెదక్‌జోన్: ఈనెల 7న జిల్లా రజక సంఘం సమావేశం మెదక్‌లో నిర్వహించనున్నట్లు సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రజకుల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రజక ఈ–రిజర్వేషన్ అమలు విషయంపై మే నెలలో ఒక లక్షకు పైగా రజకులతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తామని వివరించారు. మన హక్కుల సాధన కోసం రాష్ట్ర స్థాయిలో మన ఐక్యతను చూపడానికి హైదరాబాద్ వేదికగా జరిగే సభను 7న స్థానిక టీఎన్జీవో భవన్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర రజక సంఘం నాయకులు హాజరవుతున్నందున జిల్లాలోని అన్ని మండలాల నుంచి రజకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

'డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేయాలి'



కలెక్టర్ కార్యాలయం వద్ద బాధితులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ఉన్న వారికే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణలో కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం ఇస్తామని ఆర్డీఓ, తహసీల్దార్‌లు గతంలో హామీ ఇచ్చారని, తమకు న్యాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మనోహరాబాద్ గ్రామస్తులున్నారు.

చిరుధాన్యాలతో పోషకాహారం



కౌడిపల్లి(నర్సాపూర్): అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

కౌడిపల్లి(నర్సాపూర్): చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి పోషకాహారం అందుతుందని ఐసీడీఎస్ మండలంలోని రాయిలాపూర్ సెక్టార్ సూపర్‌వైజర్ లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని కుషన్‌గడ్డతండా పంచాయతీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి తండావాసులకు అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవాలని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యమోహన్, ఎంపీటీసీ స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, సునీత, స్వరూప, లలిత, తండావాసులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): చిరుధాన్యాలతోనే ప్రతి ఒక్కరికి పోషకాహారం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భారతి అన్నారు. మండలంలోని కాద్లూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల హెచ్‌ఎం షాహినా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనుల పండువగా భక్తాంజనేయ ఆలయ వార్షికోత్సవాలు



గోమాతకు పూజలు చేస్తున్న అర్చకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్‌లో భక్తాంజనేయ నవగ్రహ హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారి సన్నిధిలో హోమం, ప్రతిష్ఠ చేశారు. స్వామివారి విగ్రహాలను ఊరేగించి, వేదపండితుల ఆధ్వర్యంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కోదండరామస్వామి ఉత్సవాలు



శివ్వంపేట(నర్సాపూర్): పలకీసేవలో భక్తులు



కౌడిపల్లి(నర్సాపూర్): రాజిపేటలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కోదండరామస్వామి ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సీతారామచంద్రస్వామి రంగోళి పల్లకి సేవ గ్రామంలోని ప్రధాన వీధులు గుండా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పోచగౌడ్, పైనం యాదగిరి, అశోక్, గౌరి శంకర్, కొండల్, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేటలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్రస్వామి పల్లకీసేవను గ్రామస్తులు నిర్వహించారు. స్వామివారికి సర్పంచ్ లింగంగౌడ్, ఉపసర్పంచ్ మాధవిశివ, గ్రామస్తులు పూజలు చేశారు.

సంక్షిప్త వార్తలు

నేటి నుంచి హనుమాన్ జయంతి ఉత్సవాలు

తూప్రాన్: పట్టణ సమీపంలోని పెద్ద చెఱువు కట్టపై వెలసిన వీరాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈ నెల 4 నుంచి 6 వరకు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్లు ఆలయ అర్చకుడు ఆత్రేయశర్మ సోమవారం తెలిపారు.

పరామర్శ

నిజాంపేట(మెదక్): మండలంలోని నందగోకుల్ గ్రామంలో వారం రోజుల క్రితం మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యాదగిరి కుటుంబాన్ని సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మండలాధ్యక్షుడు లింగం, జిల్లా కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షుడు మారుతి, నసిరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికుడిపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అంసాన్‌పల్లి గ్రామపంచాయతీ కార్మికుడిపై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు అర్జయ్యను సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవిని కలిసి అ కారణంగా తొలగించడమే కాకుండా, తొమ్మిది నెలల వేతనం చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంలో సర్పంచ్, కార్యదర్శి ఆలోచించి అర్జయ్యను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేదంటే మండలంలోని పంచాయతీ కార్మికులతో కలిసి గ్రామపంచాయతీని ముట్టడిస్తామని ఆమె తెలిపారు.

ఆర్టిజన్‌లను యథావిధిగా కొనసాగించాలి

నిజాంపేట(మెదక్): విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లను బదిలీలు చేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని పలు సబ్‌స్టేషన్లు ఆర్టిజన్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. బదిలీలతో విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు ఒక ఫీడర్‌కు ఎల్‌సీ తీసుకుంటే మరో ఫీడర్‌కు విద్యుత్ సప్లై ఉంటుందని తెలిపారు.

పాఠశాల అధినేతకు విద్యారత్న అవార్డు



నర్సాపూర్: పట్టణానికి చెందిన ప్రైవేట్ పాఠశాల అధినేత నర్సింహారెడ్డిని అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమి ప్రతినిధులు సోమవారం విద్యారత్న అవార్డుతో సన్మానించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తనను విద్యారత్న అవార్డుతో అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమి అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ సన్మానించారని నర్సింహారెడ్డి చెప్పారు.

'సీఎం రాజీనామా చేయాలి'

నర్సాపూర్: ప్రశ్న పత్రాల లీకేజీలకు సీఎం కేసీఆర్ బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్, బీజేపీ నాయకుడు మురళీయాదవ్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల తెలంగాణ టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాలు లీక్ అవ్వడంతో నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చందంపేట ఎంపీటీసీ శివకుమార్ కాంగ్రెస్‌కు రాజీనామా

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ నాయకుడు మండలంలోని చందంపేట గ్రామ ఎంపీటీసీ శివకుమార్ అవమానంతో పార్టీలో ఉండలేక, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం తెలిపారు.

మినరల్ వాటర్ ఫ్రిజ్ ఏర్పాటు

మెదక్‌జోన్: పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో సోమవారం ప్రయాణికుల కోసం చల్లని మినరల్ వాటర్ అందించే ఫ్రిజ్ ఏర్పాటు చేయగా, డిపో మేనేజర్ రవిచందర్ ఫ్రిజ్‌ను ప్రారంభించారు. అసిస్టెంట్ మేనేజర్ వీరబాబు, తిరుమలేశ్, కిషన్, పీఆర్‌ఓ రమేశ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల్లో రక్తహీనత తగ్గించాలి

నార్సింగి ఎంపీపీ సబిత



చిన్నారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న అధికారులు

రామాయంపేట(మెదక్): మహిళల్లో రక్తహీనత తగ్గించాలని, శిశు మరణాలను తగ్గించే దిశగా అంగన్‌వాడీల పాత్ర కీలకమని నార్సింగి ఎంపీపీ చిందం సబిత అన్నారు. రామాయంపేటలో సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు వారు నిర్వహించిన పోషణ్ పక్వాడా కార్యక్రమంలో రామాయంపేట, చేగుంట, చిన్నశంకరంపేట, నిజాంపేట, నార్సింగి, వెల్దుర్తి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు ఎంపీపీలు, ఎంపీడీఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మహిళల్లో రక్తహీనత తగ్గించడంతో పాటు వ్యాధి నిరోధకశక్తి పెరిగేలా ఆహారం తినాలని సూచించారు. ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చన్నారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయమై అంగన్‌వాడీ కార్యకర్తలు వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశంలో ఆరోగ్యవంతులైన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ భిక్షపతి, ఎంపీడీఓలు ఉమాదేవి, ఆనందమేరి, స్థానిక ఎస్‌ఐ రంజిత్, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు, పోషణ్ అభియాన్ జిల్లా, బ్లాక్ అధికారులు, సఖీ, ఎంఎస్‌కే, ఐసీపీఎస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని నర్సంపల్లి పెద్ద తండాలో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను సోమవారం ఎంపీపీ సబిత, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యతగా పనులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ చత్రియా నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు, సొసైటీ డైరెక్టర్ బిక్యానాయక్, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు తౌర్యానాయక్, నాయకులు బాషా నాయక్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఫైజాబాద్ గ్రామంలోని 9వ వార్డులో సర్పంచ్ మనోహర సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మల్లమ్మ, ఉపసర్పంచ్ రాములు, నాయకులు నర్సింహారెడ్డి, సంగాగౌడ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ మహేందర్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం మండల బీజేపీ అధ్యక్షుడు పోగుల రాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేపీ కార్యకర్తలు స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు శంకర్, మైనార్టీ మోర్చా మండలాధ్యక్షుడు సయ్యద్, బీజేపీ నాయకులు పోతరాజ్ పోచయ్య, స్వామి, సాయి, కిషోర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తూప్రాన్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

తూప్రాన్: పట్టణంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం ఘనపూర్ శివారులోని ఎస్‌ఎఫ్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాణి, ఎంపీపీ స్వప్న, అన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల ఇన్‌చార్జ్‌లు మల్లేశం, వెంకటేశ్వర్లు, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి, జెడ్పీ చైర్మన్ హేమలత, మాజీ ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డిలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రమేశ్‌యాదవ్, ఆకుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



మెదక్ జోన్: దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మెదక్ జోన్: దొడ్డి కొమురయ్య 96వ జయంతిని సోమవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం విద్యార్థి ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎల్లయ్య, కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు బాధ్యులు విఠల్, పవన్, మల్లేశం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ రూరల్: మండలంలోని పెద్ద చింతకుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పించిన వారిలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నరేందర్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్, నవనీత, దశమ్మ, రుక్మిణి, రాములు, రాజు విద్యార్థులున్నారు.

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన వారిలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో కొల్చారంలో దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన వారిలో జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి విఠల్ కురుమ, కుమార్, శ్రీకాంత్, లక్ష్మయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న వీఓఏలు

కౌడిపల్లి(నర్సాపూర్): ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కౌడిపల్లి ఐకేపీ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. వీఓఏల సంఘం మండల అధ్యక్షుడు ఏసు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వీఓఏలు సమ్మె చేశారు. కార్యక్రమంలో వీఓఏలు శశిరేఖ, లావణ్య, మాధవి, జ్యోతి, స్వాతి, స్వప్న, సామేల్, లాల్య, దేవ, రాజు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడొచ్చు



సీపీఆర్‌పై శిక్షణ ఇస్తున్న సీఐ షేక్ లాల్‌మధార్, ఎస్ శివప్రసాద్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): సీపీఆర్ శిక్షణతో ఎంతమంది ప్రాణాలు కాపడవచ్చని నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మధార్ తెలిపారు. సోమవారం మండలంలోని తునికి రైతు వేదికలో ఆటోడ్రైవర్లు, పోలీసులకు సీపీఆర్, రోడ్డు ప్రమాద బాధితులు రక్షణపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. అకస్మాత్తుగా గుండెపోటుతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎం చేయాలో తెలియకపోవడం వల్ల ఆస్పత్రికి చేరేలోపే ప్రాణాలు పోతున్నాయన్నారు. 108 డాక్టర్ జావిద్ మాట్లాడుతూ.. కార్డియాక్ అరెస్ట్ గురైన వ్యక్తి నాడీ స్పందనలేనట్లైతే సీపీఆర్ చేస్తే పల్స్ కొట్టుకోవడం ప్రారంభం అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీజీపీ కార్యాలయం ఇన్‌స్పెక్టర్ విజయ్‌ప్రతాప్, ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, హరిచంద్‌తండా సర్పంచ్ లక్యానాయక్, ఏఎస్‌ఐలు శ్రీనివాస్, విఠల్, పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.